ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 15.07.2024 సమయం: 1905 గంటలు

ముఖ్యాంశాలు

1. కేంద్ర బొగ్గు గనుల మంత్రిత్వ శాఖ ఏడవ రౌండ్ రెండవ విడతలో మూడు బొగ్గు గనులకు సంబంధించి వాణిజ్యపరమైన ప్రక్రియలను ఈరోజు పూర్తిచేసింది.
2. స్కిల్ ఇండియా పథకం కింద ఇప్పటివరకు ఒక కోటి 46 లక్షల యువతకు, ఉపాధికి అవసరమైన నైపుణ్యాలను అందించడం జరిగిందని కేంద్ర నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపక శాఖ మంత్రి జయంత్ చౌదరి చెప్పారు.
3. తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ రుణ మాఫీ చేసేందుకు - పంట రుణ మాఫీ పథకం – 2024 అమలుకు ప్రభుత్వం ఈరోజు మార్గదర్శకాలను జారీ చేసింది.
4. నేపాల్ నూతన ప్రధానమంత్రిగా సిపిఎన్ - యుఎంఎల్ చైర్పర్సన్, కెపి శర్మ ఒలి ఈరోజు ప్రమాణ స్వీకారం చేశారు. నేపాల్ నూతన ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన కేపీ శర్మ ఓలీ ని మన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందించారు.

Coal mining - Auction

కీలకమైన బొగ్గు గనుల వేలంలో భాగంగా ఈరోజు కేంద్ర బొగ్గు గనుల మంత్రిత్వ శాఖ ఏడవ రౌండ్ రెండవ విడతలో మూడు బొగ్గు గనులకు సంబంధించి వాణిజ్యపరమైన ప్రక్రియలను పూర్తిచేసింది. మచ్చకట బొగ్గు గనులు, కుడానాలి లూబ్రీ బొగ్గు గనులు, సఖీ గోపాల్ బీ కాఖూడీ బొగ్గు గనులకు సంబంధించి అంగీకారాలు పూర్తయ్యాయి. ప్రాజెక్టుల బిడ్లను NLC ఇండియా లిమిటెడ్, గుజరాత్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్, తమిళ్ నాడు జనరేషన్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లు గెలుచుకున్నాయి. ఈ మూడు బొగ్గు గనుల నుండి సాలీనా 3 వేల కోట్ల రూపాయల ఆదాయం సమకూరగలదని, బొగ్గు గనుల్లో పనులు ప్రారంభం అయ్యాక 40 వేల మేరకు ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి కల్పన జరుగుతుందని అంచనా వేస్తున్నారు.

ఎన్.ఎస్.డి.

జయంత్ - స్కిల్ డెవలప్మెంట్

ప్రపంచ యువ నైపుణ్య దినోత్సవం సందర్భంగా ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో కేంద్ర నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపక శాఖ మంత్రి జయంత్ చౌదరి యువతను ఉద్దేశించి ప్రసంగించారు. స్కిల్ ఇండియా పథకం కింద ఇప్పటివరకు ఒక కోటి 46 లక్షల యువతకు, ఉపాధికి అవసరమైన నైపుణ్యాలను అందించడం జరిగిందని చెప్పారు. ఈ రంగంలో భారత్ ప్రయాణం ప్రత్యేకమైనదని, నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకతలను ప్రోత్సహించేందుకు పదేళ్ల క్రితమే ఒక ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేశామని చెప్పారు. 2047 నాటికి భారత్ ను పూర్తి అభివృద్ధి చెందిన దేశంగా నిలిపేందుకు తమ మంత్రిత్వ శాఖ ఈ పదేళ్ల అనుభవాన్ని మరిన్ని సమ్మిళిత పథకాలను రూపొందించడంలో వినియోగిస్తుందని చౌదరి చెప్పారు. ఈ ఏడాది ప్రపంచ యువ నైపుణ్య దినోత్సవం ఇతివృత్తం శాంతి, అభివృద్ధిలని, శాంతి నెలకొన్న

పరిస్థితుల్లోనే అభివృద్ధి సాధ్యపడుతుందని చెప్పారు. ఈ సందర్భంగా చౌదరి యువతతో ముచ్చటించి నైపుణ్య అభివృద్ధిలో శిక్షణను అందిస్తున్న వారిని పురస్కారాలతో గౌరవించారు.

ఎన్.ఎస్.డి.

ICAR Foundation Day

భారత వ్యవసాయ పరిశోధన సంస్థ ఐ సి ఏ ఆర్ వ్యవస్థాపక, సాంకేతిక దినోత్సవం ఈరోజు న్యూఢిల్లీలో ప్రారంభమైంది. రెండు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో తొలి రోజైన నేడు పాఠశాల విద్యార్థులకు వ్యవసాయం గురించిన ప్రాథమిక అవగాహన, అనుబంధ సాంకేతికతలను పరిచయం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన ఎగ్జిబిషన్లో బాలలు ఈ రంగంలో జరుగుతున్న నూతన సృజనాత్మక ఆవిష్కరణలను గమనించారు. రేపు జరిగే కార్యక్రమంలో కేంద్ర వ్యవసాయ శాఖ సహాయ మంత్రి భగీరథ్ చౌదరి, రైతు సంక్షేమ శాఖ సహాయ మంత్రి రామ్ నాథ్ ఠాకూర్ల సమక్షంలో, కేంద్ర వ్యవసాయ రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ వ్యవస్థాపక దినోత్సవ అధికారిక కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. ఈరోజు జరిగిన విలేకరుల సమావేశంలో వ్యవసాయ విద్య, పరిశోధనల కార్యదర్శి, ఐ సి ఏ ఆర్ డైరెక్టర్ జనరల్ హిమాన్షు పాఠక్ మాట్లాడుతూ, సంస్థ చేపట్టిన "100 రోజులు -100 రకాలు" , "100 రోజులు - 100 సాంకేతికతలు", "ఒక శాస్త్రవేత్త - ఒక ఉత్పత్తి" వంటి కార్యక్రమాలను పరిచయం చేశారు. నీటి నిర్వహణ, నేల ఆరోగ్యం, ప్రకృతి వ్యవసాయం, విత్తన సాంకేతికత, నూతన వ్యవసాయ పనిముట్లు వంటి రంగాల్లో నూతన సాంకేతికతలను గురించి సైతం మాట్లాడారు.

ఎన్.ఎస్.డి.

WPI inflation

కూరగాయలు, ఉత్పాదక వస్తువుల ధరల పెరుగుదల వల్ల దేశంలో వరుసగా నాలుగు నెలలో కూడా టోకు ధరల సూచి పెరుగుదలను నమోదు చేసింది. హోల్ సేల్ ప్రైస్ ఇండెక్స్ లేదా టోకు ధరల సూచి మే మాసంలో 2.61 శాతం ఉండగా, జూన్ లో 3.36 శాతంగా నమోదైంది. మే లో 9.82 శాతం మేర పెరిగిన ఆహార పదార్థాల ధరలు, జూన్ లో 10.87 శాతం పెరుగుదలను నమోదు చేశాయి. జూన్ నెలలో ఉల్లిపాయలు ధరలు 93.5 శాతం, ఆలుగడ్డలు 66.37 శాతం, పప్పు ధాన్యాల ధరలు 21.64 శాతం మేర పెరుగుదలను నమోదు చేశాయి. అయితే ఇంధనం ధరలో స్వల్ప తగ్గుదల నమోదయింది.

ఎన్.ఎస్.డి.

ఎక్స్ పోర్ట్ – ఇన్ పోర్ట్

వస్తువులు, సేవలు సహా భారత దేశ ఎగుమతుల విలువ గత ఏడాదితో పోలిస్తే జూన్ 2024 నాటికి 65.47 అమెరికన్ డాలర్లు చేరుకొని, 5.4 శాతం మేర అభివృద్ధి నమోదు చేసింది. కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ ఈరోజు విడుదల చేసిన ప్రకటన ప్రకారం... జూన్ 2024 నాటికి దిగుమతులు 73.47 బిలియన్ డాలర్లుగా నిలిచి, గత ఏడాది కంటే 6.29 శాతం మేర అభివృద్ధి నమోదు చేశాయి.

ఎన్.ఎస్.డి.

SC - NEET

నీట్ - యూజీ పేపర్ లీకేజీ లకు సంబంధించి రాజస్థాన్ హైకోర్టు ముందు నమోదైన పిటిషన్ లను సుప్రీంకోర్టుకు తరలించాలంటూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ NTA దాఖలు చేసిన తాజా

పిటిషన్లపై సుప్రీంకోర్టు ఈరోజు నోటీసులను జారీ చేసింది. ప్రధాన న్యాయమూర్తి డి.వై.చంద్రచూడ్, జస్టిస్ జేబీ పర్డీవాల, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం, రాజస్థాన్ హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన వారికి తాజా నోటీసులను జారీ చేస్తూ, ఈ అంశంపై ఇప్పటికే పెండింగ్లో ఉన్న వ్యవహారాలతో ట్రాన్స్ఫర్ పిటిషన్ లను జత చేసింది. అయితే రాజస్థాన్ హైకోర్టు విచారణ పై స్టే ఆర్డర్ ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది.

ఎన్.ఎస్.డి.

CROP LOANS

తెలంగాణాలో వ్యవసాయ భూమి వున్న ప్రతి రైతుకు 2 లక్షల రూపాయల మేర రుణ మాఫీ చేసేందుకు గాను అమల్లోకి తెచ్చిన పంట రుణ మాఫీ పథకం – 2024కి రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు మార్గదర్శకాలను జారీ చేసింది. షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు, జిల్లా సహకార కేంద్ర బ్యాంకుల నుంచి రైతులు తీసుకున్న స్వల్పకాలిక రుణాలకు ఈ పథకం వర్తిస్తుంది. 2018 డిసెంబర్ 12 న గానీ, ఆ తరువాత గానీ మంజూరైన లేదా పొడిగించిన రుణాలకు ఈ పథకం వర్తిస్తుంది. అలాగే 2023 డిసెంబర్ 9 వరకు బకాయిలున్న రుణాలకు కూడా ఈ పథకం వర్తిస్తుంది. ఈ పథకం కింద ప్రతి రైతు కుటుంబానికి 2 లక్షల రూపాయల వరకు పంట రుణ మాఫీ వర్తిస్తుంది. వ్యవసాయ కమిషనర్, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు తెలిపారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు, వ్యవసాయాభివృద్ధిని పెంపొందించేందుకు, రైతుల సంక్షేమానికి మెరుగైన చర్యలు

తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ పంట రుణ మాఫీ పథకాన్ని అమల్లోకి తీసుకువచ్చిందని ఆయన వివరించారు.

PN

Nepal new PM

నేపాల్ నూతన ప్రధానమంత్రిగా సిపిఎన్ - యుఎంఎల్ ఛైర్పర్సన్, 72 ఏళ్ల కెపి శర్మ ఒలి ఈరోజు ప్రమాణ స్వీకారం చేశారు. తాజాగా ఏర్పాటైన కూటమిలోని నాలుగు పార్టీలకు చెందిన ఇరవై ఒక్క మంది కూడా నేడు మంత్రులుగా ప్రమాణాలు చేశారు. నేపాల్ అధ్యక్షుడు రామచంద్ర పౌడేల్ వీరందరి చేత ప్రమాణ స్వీరకారాన్ని చేయించారు. ఉప ప్రధాన మంత్రులుగా నేపాలి కాంగ్రెస్ కు చెందిన ప్రకాష్ మాన్సింగ్, సిపిఎన్ - యు ఎం ఎల్ కు చెందిన విష్ణు ప్రసాద్ పౌడేల్ నేడు పదవి ప్రమాణం చేశారు.

ఎన్.ఎస్.డి.

PM Oli

నేపాల్ నూతన ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన కేపీ శర్మ ఓలీ ని మన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందించారు. భారత నేపాల్ దేశాల మధ్య కల మైత్రి మరింత బలపడి, పరస్పర ప్రయోజనకరంగా పరిణమించగలదన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఓలితో కలిసి పని చేసేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు మోదీ చెప్పారు. నేపాల్ నూతన విదేశీ వ్యవహారాల మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన ఆర్జూ రాణా దేవ్‌బా కి మన విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జయశంకర్ శుభాకాంక్షలు తెలియజేస్తూ - భారత్ నేపాల్ బహుముఖీన సహకారాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు, దేవ్‌బాతో కలిసి పని చేసేందుకు ఆసక్తిగా ఎదురు చూస్తున్నట్లు చెప్పారు.

ఎన్.ఎస్.డి.

HM - States - Floods

వరద ప్రభావిత రాష్ట్రాలు అస్సాం, గుజరాత్, ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రులతో ఈరోజు కేంద్ర హోం మంత్రి అమిత్ షా మాట్లాడి ఆయా రాష్ట్రాల్లో పరిస్థితి గురించి తాజా సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. పెరిగిన నీటి మట్టాలను గురించి అడిగిన షా, వరద పరిస్థితిని ఎదుర్కొనేందుకు కేంద్రం అన్ని రకాలైన సహాయ, సహకారాలు అందించగలరని హామీ ఇచ్చారు.

ఎన్.ఎస్.డి.

PM CMs

మేఘాలయ జార్ఖండ్ ముఖ్యమంత్రులు ఈరోజు ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలుసుకున్నారు. మేఘాలయ ముఖ్యమంత్రి కోన్‌రాడ్ కే సంగ్మా, ఝార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సొరేన్ మోదీతో న్యూఢిల్లీ లో సమావేశమయ్యారు.

ఎన్.ఎస్.డి.

Day Trump Attack

రాజకీయపరమైన విభేదాలను పక్కకు పెట్టి అమెరికన్లందరూ ఏకం కావాలని అమెరికా రాష్ట్రపతి జో బైడన్, ఆయన రిపబ్లికన్ ప్రత్యర్థి డోనాల్డ్ ట్రంప్ పిలుపునిచ్చారు. పెన్సిల్వేనియాలో హత్యాయత్నాన్ని తప్పించుకున్న ట్రంప్, గురువారం నాడు జరగనున్న రిపబ్లికన్  నేషనల్ కన్వెన్షన్ లో తన ప్రసంగం బైడెన్ ను విమర్శించడం పై కాక, జాతీయ ఏకత్వాన్ని సాధించడంపై దృష్టి కేంద్రీకరిస్తుందని చెప్పారు.

ఎన్.ఎస్.డి.

REV. BAHUDA YATRA

ప్రపంచ ప్రఖ్యాత శ్రీ జగన్నాథ రథ యాత్రకి ముగింపుగా బహుదా యాత్ర ఈరోజు జరగనుంది. జగన్నాథుడు, బలభద్రుడు, సుభద్రా దేవి ఉత్సవ విగ్రహాలను ఆలయానికి తిరిగి తీసుకువచ్చే బహుదా యాత్రకు ఒడిషాలోని పూరిలో రంగం సిద్ధమైంది. జగన్నాథ రథ యాత్రలో భాగంగా గుండెచా వెళ్లిన దేవతామూర్తులు 8 రోజుల బస తర్వాత తిరిగి ఈ రోజు శ్రీ మందిర్ కి వస్తున్న సందర్భంగా లక్షలాది మంది భక్తులు దర్శనం చేసుకుంటున్నారు.

(NSD)

రైతు భరోసా

తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా విషయంలో అత్యంత పారదర్శకంగా వ్యవహరిస్తోందనీ, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. వరంగల్, హన్మకొండ జిల్లాల్లో రైతు భరోసా కార్యక్రమ అమలు విషయమై ఉప ముఖ్యమంత్రి నేతృత్వంలో మంత్రుల బృందం రైతుల అభిప్రాయాలను సేకరించింది.

MSL

**DAY TRUMP ATTACK**

United States President Joe Biden and his Republican challenger Donald Trump have called on Americans to put aside political divisions and come together. Mr. Trump who escaped an assassination attempt in Penssylvania said his upcoming speech at the republican national convention will focus on bringing national unity rather than criticising President Biden.

The US Secret Service killed the gunman soon after he opened fire on Mr Trump in an election rally in the north eastern state of Pennsylvania. Mr. Trump will address the Republican party's National convention on Thursday.

**PM CHIEF MINISTERS**

Chief Minister of Meghalaya, Conrad K Sangma met Prime Minister Narendra Modi in New Delhi today. Jharkhand Chief Minister Hemant Soren also met the Prime Minister this afternoon.

**DAY NEPAL OATH**

Mr. K P Sharma Oli was sworn in as Prime Minister of Nepal for the fourth time. President Ramchandra Paudel today administered the oath of Office and Secrecy to Mr. Oli at Shital Niwas, the main building of Rashtrapati Bhawan.

President Ram Chandra Paudel also administered the oath of office and secrecy to the newly appointed 21 ministers. The Oli-led cabinet now includes ministers from NC, UML, Janata Samajbadi Party (JSP) and Loktantrik Samajbadi Party (LSP).

Prakash Man Singh of the Nepali Congress and CPN-UML's Bishnu Prasad Paudel have been inducted as deputy prime ministers.

Vice President Ram Sahaya Prasad Yadav, former Prime Minister and Nepali Congress President Sher Bahadur Deuba, former Prime Minister Pushpa Kamal Dahal 'Prachanda', Speaker of the House of Representatives Devraj Ghimire, among other dignitaries were present in the swearing-in ceremony.

President Paudel appointed Mr Oli to the post of Prime Minister yesterday as per Article 76 (2) of the Constitution of Nepal.

**WPI INFLATION**

Wholesale inflation in the country rose for the fourth consecutive month in June at 3.36 per cent on account of rise in prices of food articles, especially vegetables and manufactured items. The wholesale price index (WPI) based inflation was 2.61 per cent in May. It was (-) 4.18 per cent in June 2023. As per the data, inflation in food articles rose 10.87 per cent in June, as against 9.82 per cent in May.

Inflation in vegetables was 38.76 per cent during June, up from 32.42 per cent in May. Onion inflation was at 93.35 per cent, while potato was 66.37 per cent in the month under review. Pulses inflation rose 21.64 per cent in June. In the fuel and power basket, inflation stood at 1.03 per cent, marginally lower than 1.35 per cent in May.

In manufactured products, inflation was at 1.43 per cent in June, higher than 0.78 per cent in May.

The rise in June WPI was in line with the retail inflation data for the month. Retail inflation rose to four months high of 5.1 per cent in June, data released last week showed.

**ODISHA BAHUDA YATRA**

The world-famous Bahuda Yatra, the return car festival, of Lord Jagannath, his elder brother Lord Balabhadra, and their sister Devi Subhadra and Lord Sudashan is being held in the holy city of Puri in Odisha today. Lakhs of devotees have thronged to

Puri since this morning to seek blessings and witness the Bahuda Yatra, which marks the return of Lord Jagannath and his siblings from Gundicha Temple to Sri Mandir. All rituals before pulling of the three chariots are going on, while the Chhera Pahanra, sweeping around the deities on three chariots with a golden broom, by King of Puri Gajapati Dibya Singh Deb will be held between 2.30 to 3.30 this afternoon. The pulling of the chariots towards Sri Mandir is scheduled to begin at 4 this evening. The Bahuda yatra will be followed by Sunavesha of the deities atop their respective chariot on Wednesday and Adharpana, another festival, also on the chariot on Thursday. The Niladri Bije, the return of the deities to their original abode in the sanctum sanctorum of Sri Jagannath temple will be held on Friday.

**JAISHANKAR NEPAL FM**

External Affairs Minister Dr S Jaishankar has congratulated Arzu Rana Deuba on his appointment as the Foreign Minister of Nepal. In his message, Dr Jaishankar said he is looking forward to working with her to enhance India and Nepal's multifaceted partnership.

**BJP PROTEST-POWER**

BJP today held a protest in the national capital over a hike in electricity price by the Delhi government in the city. Recently, the Power distribution companies have revised the power purchase adjustment charges in the range of 6.75 percent to 8.75 percent in Delhi.

The BJP leaders and workers demonstrated in different parts of the city displaying placards over the issue and raised slogans against the Arvind Kejriwal government. Delhi BJP chief Virendraa Sachdeva attacked the city government over the matter demanding roll back of the hike. Another party leader Manoj Tiwari said the people of Delhi are neither going to forgive the power distribution companies nor the Aam Aadmi Party government on this issue.

**JAYANT - WORLD SKILLS DAY**

Minister for Skill Development and Entrepreneurship Jayant Chaudhary has said that under 'Skill India Scheme' over one crore 46 lakh people have been skilled till date. Addressing the World Youth Skills Day programme in New Delhi today, Mr Chaudhary said, India has a special journey in the field of Skill Development and Entrepreneurship as a separate Ministry was formed 10 years ago. He said, learning from the achievements in the last 10 years, his Ministry will make more inclusive Schemes so that it can contribute in the journey of India as a Developed Nation in 2047. The Minister said, the theme of this year is peace and development. He said, development can happen there where there is peace.

On the occasion, Mr Chaudhary interacted with the youth who have undertook Skill Development training and also felicitated trainers.

**COAL MINING**

The Coal Ministry has today executed Coal Mining Development and Production Agreements for three coal mines auctioned under the Second Attempt of the 7th Round. In a major development in commercial coal mining, agreements for Machhakata coal mine, Kudanali Lubri coal mine, and Sakhigopal-B Kakurhi coal mine were executed. NLC India Limited, Gujarat Mineral Development Corporation Limited, and Tamil Nadu Generation and Distribution Corporation Limited won the bid for the project. The estimated annual revenue generation under commercial auction from these three mines is around 3 thousand crore rupees. Once operational, these mines are projected to create over 40 thousand direct and indirect jobs.

**NEPAL NEW PM**

KP Sharma Oli took oath as new Prime Minister of Nepal today along with 21 Ministers from four parties in the freshly brewed alliance. President Ramchandra Paudel administered the oath of office and secrecy. More from our correspondent.
(V/C-Sweta Singh)

*72 year old CPN-UML chairperson K P Sharma Oli took oath of Office and secrecy today after Pushpa Kamal Dahal was ousted out of power on Friday. In the swearing-in ceremony that took place in President's office Sheetal Niwas in Kathmandu, Vice President Ram Sahaya Prasad Yadav, former Prime Minister and Nepali Congress President Sher Bahadur Deuba, former Prime Minister Pushpa Kamal Dahal 'Prachanda', Speaker of the House of Representatives Devraj Ghimire, were present among other dignitaries.*

*President Ramchandra Paudel appointed KP Sharma Oli to the post of Prime Minister on Sunday as per Article 76 (2) of the Constitution of Nepal.*

*There are two Newly appointed Deputy Ministers today, one from Nepali Congress Prakash Man Singh and another from CPN-UML Bishnu Prasad Paudel. Both new Deputy Prime Ministers were sworn in to their offices. Along with the post of Dy PM, Prakash Man Singh was appointed as the Urban Development Minister and Bishnu Paudel was appointed as Finance Minister.*

*President Ram Chandra Paudel administered the oath of office and secrecy to the newly appointed 21 ministers amidst this ceremony. The Oli-led cabinet now includes ministers from NC, UML, Janata Samajbadi Party (JSP) and Loktantrik Samajbadi Party (LSP). Sweta Singh for Akashvani News, Kathmandu, Nepal.*

<<<>>> Sweta Singh /Kathmandu /MAIL/1602 HRS.

**ICAR-FOUNDATION DAY**

The two-day long Foundation and Technology Day of Indian Council of Agricultural Research (ICAR) began in New Delhi today. On the first day today, school students were invited to get knowledge about agriculture and allied technologies. The students also saw an exhibhition organised on the occasion based on Agri-innovations and technologies.

Union Minister of Agriculture and Farmers Welfare, Shivraj Singh Chouhan will officially inaugurate the foundation day event tomorrow in the presence of Ministers of State for Agriculture and Farmers Welfare Bhagirath Choudhary and Ram Nath Thakur.

In a press conference today, Secretary (Agriculture Research and Education) and DG ICAR Himanshu Pathak emphasized Council's key initiatives such as '100 Days 100 Varieties', '100 Days 100 Technologies', and 'One Scientist One Product'. He highlighted recent development in technologies related to water management, soil health, organic farming, seed technology, and agricultural tools.

**EXPORT - IMPORT ESTIMATION**

India’s total exports (Merchandise and Services) combined for June 2024 is estimated at 65.47 Billion US Dollars, registering a positive growth of 5.4 percent compare to same period last year. As per the data released by the Ministry of Commerce and Industry today Total Import, (Merchandise and Services) combined for June 2024 is estimated at 73.47 Billion US Dollars, registered a positive growth of 6.29 percent as compare to corresponding period of last year.

Further, the total exports from April to June 2024 is estimated over 200 Billion US Dollars, or 8.6 percent positive growth. On the other hand, the total Import from April to June 2024 is estimated around 223 Billion US Dollars, or 8.47 percent growth, compare to the corresponding period.

Services Exports is also expected to grow by 12.16 percent between April-June 2024.

US is the top Export destination in June 2024, with an export growth of 5.98 percent compare to June 2023. Whereas, UAE is the top Import destination, exhibiting growth of 48.15 percent, in terms of change in value.